సంపుటం 11 సంచిక 285

స్థాపితము 1925 రిజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 14-9-1958 ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

6 పేజీలు 10నయాపైసలు

100916

బాలలకోసం "పంచతంత్రం" ఫిల్ము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

పంచతంత్రంకథ భారతీయ బాలలకి తెలుసు. ఇప్పుడిది వారు ఫిలింగా చూచే అవకాశం లభిస్తుంది. బాలల ఫిలిం సంఘం, యీ సుప్రసిద్ధమైన గాథ ఫిలింగా తియ్యాలని శనివారంనాడు నిశ్చయించారు. రెండు మూడు పెద్ద కథలూ, యివికాక రెండు చిన్నవీ తీయాలనుకున్నారు. పెద్దదాని నిడివు 8 వేలు చిన్నవాటిది వెయ్యి, రెండు వేల అడుగులమధ్య వుంటుంది. విదేశాల నుంచికొన్ని విశిష్టమైన బాలలచిత్రాలకి మనదేశ భాషల్లో మాటలుహత్తి ప్రదర్శించాలనుకున్నారు. బిసెబ్బుతోనున్న అంతర్జాతీయ బాలలఫిలిం కేంద్రానికి అనుబంధించి దేశంలో ఒకజాతీయ ఫిలిమ్ కేంద్రం యేర్పరచాలనికూడా నిశ్చయించారు.

సంపాదకీయం

చైనా యుద్ధానికి దిగకుండా చూడండని కృశ్చేవ్‌కు ఐక్ లేఖ

దూరప్రాచ్యంనుండి సేనల్ని ఉపసంహరించే ఉద్దేశం లేదని జవాబు

ప్రస్తుత ప్రమాదస్థితికి అమెరికా కాదు, చైనాయే కారణమని అభిప్రాయం

న్యూపోర్టు (రోడ్ ఐలెండ్), సెప్టెంబర్ 13

ఫార్మోజా పరిసర ప్రాంతాల్లో బల ప్రయోగానికి దిగవలదనీ వైపెచ్చు శాంతియుత సంప్రదింపులకు పూనుకోవలసిందనీ ప్రజా చైనానుకోరి ఆ విధంగా అది ప్రవర్తించేట్లు చూడాల్సిందిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రష్యా ప్రధాని కృశ్చేవ్‌కు ఒక లేఖ వ్రాస్తూ విజ్ఞప్తి చేశాడు.

ఈ వారంలో కృశ్చేవ్ తనకు పంపిన లేఖలో కోరినరీతిగా దూరప్రాచ్యంనుండి సేనల్ని ఉపసంహరించే ఉద్దేశం అమెరికా లేదనికూడా ఐక్ వ్రాశాడు.

దూరప్రాచ్యంపట్ల అమెరికా విధానాన్ని పాక్షిక దృక్పథంతో కృశ్చేవ్ విమర్శించినట్లు ఐసెన్ హోవర్ తన లేఖలో కొంత ప్రస్తావన చేశాడు. కృశ్చేవ్ ఐక్‌కు వ్రాసిన లేఖలో ప్రజా చైనాపై దాడి తమపై దాడిగా భావిస్తామని హెచ్చరించి ఉన్న విషయం పాఠకులెరిగినదే ఈ లేఖ ఫార్మోజా ప్రాంతంలో ప్రమాద పరిస్థితిని తొలగించగల వాతావరణం కల్పించే తీరున వ్రాయబడలేదని ఐక్ తిరుగు జవాబులో అన్నాడు. నిజానిజాల వెల్లడికన్న కృశ్చేవ్ లేఖ అంతర్జాతీయ కమ్యూనిజం శాంతులను సమర్థించేందుకు పనికివస్తున్నట్లు ఐక్ భావించాడు. తీవ్రచర్యలను ఉజ్జగించి నెమ్మదిగా ప్రవర్తించవలసిందిగా చైనా నాయకులకు కృశ్చేవ్ ఏమి వ్రాయకపోవడాన్ని తాను గమనించానని ఐక్ పేర్కొన్నాడు.

అమెరికాను దుయ్యబట్టడమే కాక నిజంగా కృశ్చేవ్‌కు శాంతి కావాలని ఉంటే శతఘ్ని కాల్పుల్ని విరమించి ఫార్మోజా సమస్యపై శాంతియుత సంప్రదింపులకు పూనుకోవలసిందిగా చైనాకు సలహా ఇవ్వాలని ఐసెన్‌హోవర్ తన లేఖలో సూచించాడు. కమ్యూనిస్టు చైనా కనుక సంప్రదింపులకు ఒప్పుకుంటే అమెరికాకూడా అందుకు అనువైన అన్ని చర్యలనూ తప్పక తీసుకుంటుందని ఐక్ హామీ ఇచ్చాడు కూడా.

"ఫార్మోజా ప్రాంత సమస్య క్లుప్తముగా ఇది కొరియాలోవలె కమ్యూనిస్టు చైనా ఇప్పుడుకూడా యీ అణుశక్తి యుగంలోకూడా బల ప్రయోగంద్వారా తన ప్రాదేశిక కాంక్షల్ని తీర్చుకోదలుస్తుందా లేదా అన్నది ప్రస్తుత సమస్య. ఫార్మోజా గానీ ఫార్మోజా ప్రాంత దీవులు గానీ ఎన్నడూ కమ్యూనిస్టుచైనా అధీనంలో లేవు. ఫార్మోజా ప్రిస్కెడార్ల రక్షణకై జాతీయచైనాతో ఒప్పందంపై సంతకాలు చేసిన అమెరికా సేనలు దూరప్రాచ్యములో నిలిచి ఉన్నాయి. కనుక వార్సాలో త్వరలో ప్రారంభమయ్యే చైనా-అమెరికా సమాలోచనల్లో బల ప్రయోగం జరుపడంపట్ల ప్రాతికూల్యం వెల్లడిస్తూ ఏకాభిప్రాయం వ్యక్తమౌతుందని ఆశిస్తున్నాను. దూరప్రాచ్య పరిస్థితి ప్రమాదకరంగానే ఉంది గాని దానికి అమెరికా మాత్రం కారణంకాదు; ఆగస్టు 23 నుండి క్విమోయ్ మట్సూ దీవులపై కమ్యూనిస్టు చైనా శతఘ్నులు ప్రేల్చడమే కారణం" అని ఐసెన్‌హోవర్ తనలేఖలో వ్రాశాడు.

తిరిగి శతఘ్ని కాల్పులు

తైపే, సెప్టెం 13: క్విమోయ్‌తీరంపై స్థానిక కాలమానం 0510 నుండి0600 లోగా 7035 శతఘ్నిగుండ్లు కమ్యూనిస్టుచైనా దళాలు కాల్చినవని జాతీయ చైనా రక్షణశాఖ నేడుప్రకటించింది. విలేఖరులను మరికొందర్ని క్విమోయ్‌కు చేరవేస్తున్న సి-46 జాతీయ చైనావిమానంమీద తీవ్రంగా గుండ్లు కురిపించి దాన్ని కమ్యూనిస్టు చైనా వెనుకకు మళ్ళించినట్లు కూడా ప్రకటించబడింది

క్విమోయ్ రక్షణవ్యవహారం

క్విమోయ్ రక్షణకు అమెరికా నౌకాదళం పూనుకోవాలా లేదా అన్నవిషయమై వాషింగ్టన్ నుండి ఇంకా స్పష్టమైన ఆదేశాలు రాలేదని నేడొక అమెరికా సైనిక ప్రతినిధి తెలిపాడు. ఈలోగా మాత్రం కమ్యూనిస్టు శతఘ్ని కాల్పులుతీవ్రమైక్విమోయ్ కు సప్లయిచేరవేయడం దుర్ఘటమౌతున్న విషయం కూడా ఆతడు పేర్కొన్నాడు. జాతీయచైనా సైనికులు ప్రిస్కెడార్స్‌లోను క్విమోయ్‌లోను కూడా తగురీతుల్లో శిక్షణ పొందుతున్నారట. ఇప్పుడు క్విమోయ్‌మీదికి ప్రేల్చడానికి సిద్ధం చేయబడి 4 వేల కమ్యూనిస్టు శతఘ్నులు ఉన్నాయన్న వార్త నాయన ఖండించలేదు. గత రాత్రి క్విమోయ్ తీరంలో 8 గంటల్లో 50 వేల కౌంట్ల కాల్పులు జరిగాయని ఆతడు అంగీకరించాడు.

'ఐక్ నిజాయితీని కమ్యూనిస్టులు పరీక్షించడం మానుకోవాలి'

గ్వాం, సెప్టెం 13: అమెరికాసైనిక కార్యదర్శి విల్సన్ బ్రూకర్ మూడు వారాల దూరప్రాచ్య పర్యటన ముగించుకొని అమెరికాకు వెళ్తూ నేడిక్కడ ఆగిన సందర్భంగా ఆగ్నేయ ఆసియా సంధిసమాఖ్య సభ్యదేశాల ప్రతినిధులతో ప్రసంగించాడు. "క్విమోయ్ సమస్యపై మనంలోంగా మా ఇది ఆరిగా ఇంకా అనేకసమస్యలకు లొంగుబాటు చూపాల్సి రాగలదు, జాగ్రత్త"అని ఆతడువారిని హెచ్చరించాడు, కమ్యూనిస్టులకు బల ప్రయోగంతప్ప మరేమీ తెలియదని ఆతడు వ్యాఖ్యానించాడు. ఐసెన్‌హోవర్ నిజాయితీని "వాళ్లు" పరీక్షించడం మానుకుంటే మంచిదని బ్రూకర్ సలహాఇచ్చాడు ఫార్మోజా ప్రాంత రక్షణకు అక్కడ 10 వేల మంది ఉన్నారని ఆతడు తెలిపాడు. బ్రూకర్ నేడే హవాయ్‌కు బయలుదేరివెళ్లాడు. (యు.పి.ఐ.)

బలవర్ధకమైనకొత్త ఆహారపదార్థం

ఎం. పి. ఎఫ్. ఉత్పత్తికి అన్ని రాష్ట్రాలూ ఫ్యాక్టరీలనునెలకొల్పాలని డా॥ దేశ్‌ముఖ్ విజ్ఞప్తి

[మా స్టాఫ్ విలేఖరి]

హైద్రాబాద్, సెప్టెం 13

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి, భారత మీల్స్ ఫర్ మిలియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడూ అయిన డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేటిఉదయం లేక్‌వ్యూ అతిథిగృహంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ప్రస్తుతం మైసూరులో తయారు చేయబడుతున్న మల్టిపర్పస్ ఫుడ్ (ఎం. పి. ఎఫ్) ప్రోటీన్లు ఎక్కువగా గలబలమయినపదార్థమనిదేశంలోని వైద్యాధికారులు ధ్రువపరిచారన్నారు.

అట్టి ఆహారాన్ని తయారు చేయడానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ పూనుకోవాలని కూడ ఆయనన్నారు. ఫ్యాక్టరీని నెలకొల్పడానికి సుమారు 9 లక్షల రూపాయల ఖర్చు అవుతుందన్నారు.

ఆ కొత్త బహుళార్థక ఆహార పదార్థం వేరుసెనగతో తయారు చేయబడుతుందనీ, అయితే వేరుసెనగ అనగానే ఎవరైనా ఆందోళన చెందవచ్చునని చెబుతూ, వేరుసెనగ గింజలలోనూనెను 95 శాతం తీసివేసి ఆపిప్పిని శుద్ధిచేసి విటమినులు, లోహ పదార్థాలు యితర బలవర్ధక పదార్థాలను అందు కలుపుతారని ఆయనన్నారు.

ఈ ఆహారాన్ని బలహీనులైన పిల్లలకుయిచ్చి చూడగా మూడు మాసాలలో ఎంతో అభివృద్ధి కనబడిందనీ, పెద్దలుకూడ దీనిని వాడి బలపడవచ్చుననీ ఆయనన్నారు.

పౌడర్ రూపంలో తయారయ్యే ఈ ఆహార పదార్థాల్ని పాలలోగాని, యితర వంటకాలలోగాని వాడవచ్చును. ఈ పదార్థంతో బిస్కట్లు కూడ చేయవచ్చు. ఈ పౌడర్ ఔన్సు 4 నయాపైసలకు మించిన ఖరీదు ఉండదు. ఇంత చౌకలో యింత బలవర్ధకమైన పదార్థం వేరొకటి ఉండదని ఆయనన్నారు.

భారత వైద్యసమితి ఈ ఆహార పదార్థంపై పరిశోధన జరిపింది.

"యునిసెఫ్" కూడ ఈ విషయమై చాల శ్రద్ధతీసుకొంటున్నది ప్రధాని నెహ్రూకూడ ఈ కొత్త ఆహారాన్ని ప్రోత్సహించవలసిందిగా రాష్ట్రాలకు వ్రాశారు.

ప్రతిరాష్ట్రమూ ఒకటేగాక, ఒకటి కంటె ఎక్కువ ఫ్యాక్టరీలను నెలకొల్పి ఈ పదార్థాన్ని తయారు చేయాలని డా॥ దేశ్‌ముఖ్ సూచించారు.

దేశమంతటా ఈ ఆహార ప్రచారములో నిమగ్నమైన శ్రీజాలు రాష్ట్ర ప్రభుత్వ అధికారులనుకూడ కలసి ఈ విషయమై చర్చలు జరిపారు.

ఈ ఆహార పదార్థం చాలబలమైనదని ప్రజలకూ, ప్రభుత్వానికి నచ్చజెప్పాలని ఆయన భావిస్తున్నారు.

పత్రికాప్రతినిధులకు ఈ పదార్థపు కలపబడిన వంటకాలు యివ్వబడినవి. ఈ పౌడర్ ప్యాకట్లుకూడ యివ్వబడినవి.

గోహత్యానిరోధంపై శ్రీకాళేశ్వరరావు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గోహత్యానిరోధక సమితి కార్యదర్శి విమర్శ

విజయవాడ, సెప్టెంబర్ 13

గోహత్యా నిరోధ సందర్భములో హైద్రాబాద్‌లో స్వామి రామచంద్రవీర్ సాగిస్తున్న నిరశనవ్రతాన్నిగూర్చి శ్రీ కాళేశ్వరరావుపత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆ సభలో చేసినప్రస్తావన అసమంజసంగా ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి తగు అవకాశం యివ్వకుండా ప్రతివారు నిరశనవ్రతాలద్వారా వత్తిడి తేవడం తగనిపని అని అందరు అంగీకరిస్తారు. కాని గోహత్యానిరోధం విషయంలో ప్రభుత్వానికి అవకాశము యివ్వకపోవడం అనే విషయమేలేదు. రాజ్యాంగంద్వారా నిర్దేశితమైన ఈ అంశాన్ని బయల్పరుస్తూ, ప్రభుత్వానికి కోట్ల మంది సంతకాలతో విజ్ఞప్తులు వెళ్ళాయి. ఆంధ్రప్రభుత్వపు కోరికపై బిల్లుపై మళ్ళీ ప్రజాభిప్రాయం వ్యక్తం చేయబడింది. బిల్లు [అనవసరంగా] సెలెక్టు కమిటీకి పంపబడ్డ తరువాత ఏమైనా రూపం పైగా చేసి చూడడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఇంతకన్న ఎక్కువ అవకాశాలు ఏమి యివ్వాలో తెలియరాదు ఇన్ని జరిగినా యింతవరకు ఆ సమస్య విషయంలో ఒక్క అంగుళమైనా పురోగమనం జరుగలేదు. చివరకు కొందరు సెలెక్టుకమిటీ సభ్యులకు కూడ విసుగుపుట్టింది శ్రీ మతి లక్ష్మీ కాంతమ్మ అనే సభ్యురాలు యీ విషయం స్వరంగా తెలియజేస్తూ చేయవలసిందని శ్రీ కాళేశ్వరరావుగారికి ఉత్తరం వ్రాయవలసి వచ్చింది. ఈ విషయాలు అన్నిటిని అవతల ఉంచి, యీ ఉపవాసం ఏదో ఆకస్మికంగా జరిగినట్లు ప్రభుత్వ ధోరణి అంతా చక్కగా ఉన్నట్లు శ్రీ కాళేశ్వరరావుగారు హడావిడిగా పత్రికా విలేఖరుల సభలో "స్వామి వారు చాలాకూడనిపని చేస్తున్నా"రని దండంపెట్టినట్లు చేస్తున్నారని ఆయనన్నారు. నిరశనవ్రతానికి దారితీసిన పరిస్థితులు గమనించకుండా, స్వామివారి అభిప్రాయాలు తెలిసికోనేందుకు కూడ ఏలాంటి ప్రయత్నాలు చేయకుండ, ఎవరో వ్రాసిన లేఖకు జవాబుగా పత్రికా సమావేశములో స్వామి ఉపవాసాన్ని విరమించాలనడం సక్రమముగా లేదు. ఏమైనా శ్రీ కాళేశ్వరరావు స్థూలంగా ఈ ఆశయాన్ని సమర్థిస్తున్నానన్నందుకు, వ్యవహారాలు త్వరగా తెమల్చునని సెలెక్టు కమిటీకి వ్రాస్తానన్నందుకు, ఆంధ్ర గోహత్యానిరోధకసమితి ధన్యవాదాలు తెలుపుతోంది. ఇలాంటివిమర్శల ద్వారా గాక వారేదైనా నిర్దుష్టమైన యత్నంద్వారా స్వామి నిరశన వ్రతం ఆపుజేసేందుకు గోహత్య నిరోధింపజేసేందుకు సహకరించవలసిందని కోరుతున్నాం కూడ.

క్రమశిక్షణరాహిత్య సమస్యా పరిష్కారం

ఎన్.సి.సి. శిక్షణమేనని 13 వ ఆంధ్ర నావికుల యూనిట్‌ను ప్రారంభిస్తూ వైస్‌అడ్మిరల్ కటారీ సూచన

హైద్రాబాద్, సెప్టెం 13

బాధ్యతల్ని అవగాహనచేసుకోడం, క్రమ శిక్షణ, విధ్యుక్త ధర్మ నిర్వహణ మున్నగునవి నేషనల్ కేడెట్‌కోర్ శిక్షణలో నిక్షిప్తమై ఉన్నాయి కాబట్టి ప్రముఖులను కలవర పరుస్తున్న విద్యార్థుల క్రమశిక్షణారాహిత్య సమస్య ఎక్కువగా ఎన్. సి. సి. శిక్షణకు విద్యార్థులు [illegible] నుకుంటే పరిష్కారం కాగలదని భారత నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ శ్రీ ఆర్. ఎన్. కటారీ అన్నారు.

నేషనల్ కేడెట్‌కోర్ 13వ ఆంధ్ర నావికుల యూనిట్‌కు నిజాంకాలేజి గ్రౌండ్సులో నేడు వైస్ అడ్మిరల్ కటారీ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కార్యక్రమాన్ని రేపు రాత్రి 9-45 లకు హైద్రాబాద్ రేడియో కేంద్రం ప్రసారం చేస్తుంది.

ఎన్. సి. సి. లో పదిశాతం నౌకాబలానికై కేటాయింపబడి ఉందనీ కాని అందులో చేరేందుకు 3 శాతం కన్నమించి విద్యార్థులు ఔత్సుక్యం చూపడంలేదనీ నౌకాదళంలో ఉద్యోగం చాల ఆకర్షవంతంగా ప్రోత్సాహకరంగా ఉంటుందనీ శ్రీ కటారీ తెలిపారు.

నౌకా దళాధిపతిగా పదవి స్వీకరించిన పిమ్మట శ్రీ కటారీ ప్రారంభోత్సవం జరిపిన యూనిట్ యిదే. ఈ ప్రారంభోత్సవం నిజాం కళాశాలలో జరిగింది. (వైస్ అడ్మిరల్ కటారీయే ఒకప్పుడు ఆ కళాశాల విద్యార్థి.) ఈస్టర్నకోర్టు కమెడోర్ ఎం. కె. పాటెల్ కూడ హాజరయ్యారు.

వైస్ అడ్మిరల్ కటారీ తన అన్న స్థలానికి రెండుదినాల పర్యటనపై గార్లు సన్నీనర్లుగనూ ఉండుటకు నిర్ణయం చేయబడింది. ఈ సాహిత్య, నాటక శాఖల ద్వారా తరుచు సాహిత్య సభలు, వివిధ భాషలలో నాటక ప్రదర్శనలు జరుపబడును.

వచ్చారు. రేపాయన హకీంపేటలోని బెట్ శిక్షణ విభాగాన్ని, ఇ. ఎం. ఇన్స్యూలును, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిని సందర్శిస్తారు.

నేటి కార్యక్రమ సందర్భంగా జరిగిన ఎన్.సి.సి. నావల్ లింగ్ పెరేడ్‌ను నిజాం కాలేజి లెక్చరర్ సబ్ లెఫ్టినెంట్ మజన్ కర్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు, విద్యార్థినులు మొత్తం 442 మంది కేడెట్లు పాల్గొన్నారు. పెరేడ్ అనంతరం కటారీ యూనిట్ పతాకాన్ని ఎగురవేశారు.

భార్యాసమేతంగా నేడు కటారీ హైద్రాబాద్ రాగానే విమానాశ్రయంలో ఎన్.సి.సి. డిప్యూటీ డైరెక్టరు (న్యూఢిల్లీ) కెప్టెన్ [illegible], లింగ్ కమాండర్ పి. జెనూత్యూస్‌లు స్వాగతమిచ్చారు.

ఎన్.సి.సి. సేవా సంఘం డైరెక్టరు స్థాయిని బ్రిగేడియర్‌నుండి మేజర్ జనరల్‌కు మార్చాలని సిఫారసు చేసింది. ప్రస్తుత మా పదవిలో బ్రిగేడియర్ అమృతసింగ్ ఉన్నారు. (యు పి ఐ.)

సాహిత్య, సాంస్కృతిక కార్యకలాపాలు

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యాలయ భవనములోది 4-9-58 న శ్రీ ఆంజనేయశర్మగారి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సాహిత్య, సాంస్కృతిక కార్యకలాపాలను ప్రత్యేక కార్యక్రమముల ద్వారా విరివిగా నడుపుటకు నిర్ణయం జరిగినది. నాటక శాఖకు శ్రీ అట్లూరి రామారావు, శ్రీ అడుసుమిల్లి కృష్ణమూర్తిగార్లు కన్వీనర్లుగనూ, సాహిత్య శాఖకు శ్రీ పోతరాజు సీతారామారావు, శ్రీ చి. [illegible]. సుబ్రహ్మణ్యం గార్లు కన్వీనర్లుగనూ ఉండుటకు నిర్ణయం చేయబడింది. ఈ సాహిత్య, నాటక శాఖల ద్వారా తరుచు సాహిత్య సభలు, వివిధ భాషలలో నాటక ప్రదర్శనలు జరుపబడును.

అక్టోబరు 4 న విచిత్ర వినోద విలాసోత్సవం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహాయతా నిధికోసం బాగ్‌ఆంలో

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ పోషకత్వాన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహాయతా నిధినిమిత్తం బాగ్‌ఆంలో అక్టోబరు 4న బ్రహ్మాండమైన స్థాయిలో విచిత్రవేషధారణ ప్రదర్శనోత్సవం జరుపడానికి ఏర్పాట్లపై ఒక సారథ్య సంఘం నియమింపబడింది.

విచిత్ర వేషధారణ ప్రదర్శనోత్సవమే కాక, బాల్‌డాన్సులు, వినోద శేఖి కార్యక్రమాలు, పోటీలు, పుష్ప ప్రదర్శనలు, భారతీయ నృత్య ప్రదర్శనలుకూడా ఆసందర్భంగా నిర్వహింపబడుతాయట.

ఖాన్‌అబ్దుల్ గఫార్ ఖాన్ అరెస్టు

కరాచీ, సెప్టెం 13

ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను నేడు పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది.

ప్రభుత్వాజ్ఞను ధిక్కరించి ఆయన క్వెట్టాలో ప్రవేశించబోగా యీ అరెస్టు జరిగింది. ఈ ఉదయం గఫార్‌ఖాన్ కారులో కరాచీనుండి క్వెట్టాకు బయలుదేరాడు. ఆయన సరిహద్దు దాటకుండానే అరెస్టు చేయబడ్డాడు.



బిర్జ్ హోటల్‌లో జరిగిన రాష్ట్ర ముద్రాపకుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. —ఫొటో: లిబర్టీ స్టుడియో

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైద్రాబాదు, సెప్టెం 13

1956 జూలైనెలలో రాష్ట్రంలో కలరావ్యాధి యింకా బాగా తగ్గింది. మొత్తం యీనెలలో 408 మంది కి. సోకగా 214 మంది మరణించారు. గతనెలలో 841 మందికిసోకి 378మంది మరణించారు. శ్రీకాకుళం, విశాఖ, కృష్ణా, మెదకు, నల్లగొండ జిల్లాలలో యీవ్యాధి అధికంగా సోకింది. తూర్పు, పశ్చిమ గోదావరులు, గుంటూరు, కర్నూలు, అనంతపురం, వరంగల్లు, ఆదిలాబాదు, నిజామాబాద్, హైద్రాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ, ఒంటనగరాలలోనూ అక్కడక్కడ చెదురుగా కలరా సోకింది. యితర జిల్లాలలో యీ వ్యాధిలేదు. అందరికీ కలరా టీకాలు వేయటం, వ్యాధిసోకిన ప్రదేశాలను, వస్తువులను వేర్పరచటం మొదలగు నివారణ చర్యలు గైకొనబడినవి. ప్రజారోగ్య శాఖ సిబ్బంది 1,33,186మందికి కలరా టీకాలు వేశారు.

మశూచి: యీ నెలలో మశూచి వ్యాధి రాష్ట్రంలో కొంచెం ఎక్కువైంది 1043 మందికి సోకి 289 మంది చనిపోయారు. అంతకుముందు నెలలో 692 మందికి సోకగా 280 మంది మరణించారు. శ్రీకాకుళం, విశాఖ, పగో. కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో యీవ్యాధి ఎక్కువగా సోకింది. తూగో, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ, ఒంటనగరాల్లోనూ అక్కడక్కడ కొద్దిగాసోకింది మిగిలిన జిల్లాలలో లేదు. మొత్తం 1,18,888 మందికి టీకాలు వేశారు. యిందులో 18,547ప్రాథమికటీకాలు. కార్మిక సంక్షేమ కేంద్రాలలో 454 మంది పిల్లలు హాజరవుతున్నారు. 1958 మంది పిల్లలకు స్నానాలు, తలదువడం, నూనెరాయటం జరిగింది 328 మంది పిల్లలకు, 30 మందినల్లులకు పాలు, బియ్యం, గంజి యిచ్చారు. 60 మంది తల్లులకు 102 పిల్లలకు స్వల్పచికిత్సలు జరిగాయి. పెల్తు విజిటర్లు 1788 సార్లు సందర్శించి వైద్యసలహాలు యిచ్చారు మూడు కార్మిక సంక్షేమ కేంద్రాలలో కష్టపని తరగతులకు 443 మంది హాజరయ్యారు. కథాకథనం విషయంమీద 9 ప్రసంగాలు, గృహశాస్త్రం మీద 16 ప్రసంగాలు జరిగినవి నాలుగు కార్మిక సంక్షేమ రాత్రి పాఠశాలలో పెద్దలు 56 మంది పిల్లలు 54 మంది హాజరైనారు మ్యూనిసిపల్ వైద్యశాలలో 3184 మంది కొత్తవారు, 8498మంది పాతవారు అవుట్ పేషంట్లుగా చికిత్స జరిగింది. 937 కుక్కలు చంపబడినవి. అనలిటికల్ లేబరేటరీలో 27 రకాల శాంపిల్లు తినే నూనెలు పరీక్షించబడినవి. మామిడి పండ్లు, అరటి వగైరా పండ్లు, పాలు, పెరుగు వగైరా దినుసులు పరీక్షకానివి 116 డజన్లు, 284 పౌనులు తీసివేయబడినవి.

పన్నుల చెల్లింపు వర్తకుల విధ్యుక్త ధర్మం

రాష్ట్ర గ్రెయిన్-సీడ్స్ వ్యాపారస్తుల సభలో శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఉద్బోధ

ఆహార ధాన్యాలపై పన్ను లేవీ ఉండరాదని తీర్మానం

హైద్రాబాద్, సెప్టెంబరు 13

దేశస్తుల భౌతిక సదుపాయాల కల్పనకు ప్రధానపాత్రవహించవలసిన వ్యాపారస్తులుప్రభుత్వానికి పన్నులు కట్టడం విధ్యుక్త ధర్మంగా భావించాలని ఆంధ్రప్రదేశ్ గ్రెయిన్-సీడ్స్ వర్తకుల సంస్థ ప్రథమమహాసభలో ప్రసంగిస్తూ హోంమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఉద్బోధించారు.

వ్యాపారస్తులు ఉదారంగా అనేక అవసరాల్లో విరాళాలిచ్చి సమాజానికి తోడ్పడిన అనేక సంఘటనల నాయన ప్రస్తావించారు. అటువంటి ఉదారులైన వర్తకులు యీనాడుప్రజా ప్రభుత్వం వేసిన పన్నుల్ని కట్టడానికి వ్యతిరేకించడం తనకు ఆశ్చర్యకరంగా ఉందని శ్రీరంగారెడ్డి అన్నారు. ఎన్నోపన్నులున్నవనీ, వ్యాపారస్తులు ఇబ్బందిపడుతున్నారనీ ప్రభుత్వానికి తెలుసు; అయినా ఎక్కువమందికి సౌకర్యాలు కల్పించాలన్న భావంతోనే ప్రభుత్వము కృషిచేస్తున్నదని శ్రీరంగారెడ్డి విశదీకరించారు.

అమ్మకంపన్నుకట్టేది కొనుగోలుదారు కనుక ఆతనినుండి రావలసిన వ్యక్తిరేకోద్యమం వర్తకులనుండి ఎందుకు రావలసివస్తున్నదని హోంమంత్రి కొంతమందలించారు.

ధర్మశీలుల క్రింద వసూలైన ధనం సక్రమంగా వినియోగింపబడడంలేదని యీ మధ్య తెలుస్తున్నది, అలాదుర్వినియోగం చేసేవారు దేశద్రోహులే అని శ్రీ రంగారెడ్డి హెచ్చరించారు. బహుముఖ అమ్మకంపన్ను మాత్రం చిన్నతరహా వర్తకులకు కొంత భారంగానే ఉంటుందని ఆయన ప్రస్తావించారు. మంత్రివర్గం వర్తకుల సమస్యల్ని పరిశీలించగలదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఇక సేల్స్‌టాక్స్‌అధికారుల మర్యాదాహీన ప్రవర్తనలను గురించిన అంశాలను శాసనసభలోని తమ ప్రతినిధులద్వారా పరిష్కారానికై ప్రయత్నించవలసిందిగా శ్రీరంగారెడ్డి సలహా ఇచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. మల్లయ్య స్వాగతోపన్యాసమిచ్చారు. 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త నివేదిక సమర్పించారు.

అధ్యక్షోపన్యాసం

ఈ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ భగవాన్‌దాస్ అగర్వాల్ ప్రభుత్వం వ్యాపారాన్ని సాధారణ ధోరణిలో నడువనిస్తే దిమాండుకు తగినట్లు ధరలస్థాయి ఉంటుందన్నారు. ఓనల్ పద్ధతి తొలగిస్తే రైతుకు, వ్యాపారస్తునికి, కొనుగోలు దారునికి మంచిదని ఆయన భావించారు. ఈనాడు ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు జనాభా పెరుగుదల, ద్రవ్యోల్బణ పరిస్థితి, లోటుదారీ బడ్జెటువిధానం ముఖ్య కారణాలని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

ఆహార ధాన్యాల్ని అన్నిరకాల పన్నులనుండి మినహాయించాలని ఆయన అభ్యర్థించారు ఒంటనగరాల్లో మరుగుకు రెండణాల చొప్పునగల ఆక్ట్రాయి పన్ను చాల పీడుగుపాటువంటిదని శ్రీ అగర్వాల్ వ్యాఖ్యానించారు. ఆంధ్రలో ఫెడ్రిలైజరు ఫ్యాక్టరీ ప్రారంభం చేయాలనీ అల్లీ బరునుండి ఎక్కువ యేళ్ళు రైల్వే రవాణా ఛార్జీలు ఆహార ధాన్యాలకు వర్తింపరాదనికూడా ఆయనకోరారు.

తీర్మానాలు

ఈ మహాసభలో యీ దిగువ అభ్యర్థనలతో తీర్మానాలు కావించబడ్డాయి.

ఆహార ధాన్యాలు, తవుడు, గోధుమపొట్టు, మున్నగునాటికి అమ్మకంపన్ను, కొనుగోలుపన్ను వర్తించరాదు. కాయధాన్యాలు, పప్పులు, మున్నగువాటిపైకూడా అమ్మకంపన్ను కూడదు. కమీషన్ ఏజంటురు, 25 మాత్రమే లైసెన్సు ఫీజుగా ఉండాలి. 25 వేలలోపు టర్నోవరు గలవారికి అమ్మకంపన్ను విధింపరాదు. ఆహార మండలాల్ని రద్దుపరచాలి (ఎ.ఎన్ ఎస్.)

ఫార్మోజాప్రాంతపరిస్థితి

డల్లెస్ పత్రికాయామూ సంయుక్త ప్రకటన

వాషింగ్‌టన్, సెప్టెం 13

ఫార్మోజా జలసంధిలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని బలప్రయోగానికి దిగకుండా శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలని జపాన్ విదేశాంగమంత్రి ఫుజియామా యు. ఎస్. సెక్రటరీ ఆఫ్‌స్టేట్ జాన్ ఫాస్టర్ డల్లెస్ నిన్న ఒక సమష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

రెండు రోజులుగా జరిగిన వీరి సంప్రదింపులు ముగిసిన తర్వాత చేయబడిన ఈ సమష్టి ప్రకటనలో దూరప్రాచ్యంలో కమ్యూనిస్టు చైనా బల ప్రయోగానికి దిగడంవల్ల పరిస్థితి ఉద్రిక్త రూపాన్ని దాల్చినదని అంగీకరించారు.

విద్యుచ్ఛక్తి మరమనిషి

జెనీవా, సెప్టెం 13

అణుశక్తి సమావేశం సందర్భంలో ఏర్పాటు చేయబడిన పారిశ్రామిక ప్రదర్శనం శాలూకు అమెరికన్ విభాగం సందర్శించిన ప్రేక్షకులందరూ విద్యుచ్ఛక్తితో పనిచేసే మరమనిషి [రాబట్]ని గొప్ప ప్రదర్శనల్లో ఒకటిగా ఎన్నుకొన్నారు. ఆ సాధారం 80 పౌనుల బరువును నిర్విరామంగానూ, 50 పౌనుల బరువును అడపదడప మోయగలదు ఎలక్ట్రానికల్‌గా కంట్రోలు చేయబడే "చేతులు", ఒక టేబుల్ క్రేన్, అదనపు దృష్టికోసం ఒక స్టీరియో టెలివిజన్ ఆ యంత్రములో అమర్చారు రేడియో యాక్టివ్ లేబొరేటరీల్లో ఇకనుంచి ఇట్లాంటి మరమనుషులను ఉపయోగిస్తారు. తదితర రిమోటు కంట్రోలు పరికరాలను, రిమోటు కంట్రోలు విధానం మూలంగా అది పూర్తిగా రిపెయిర్ చేయగలిగిన విధంగా దానిని రూపొందించారు. ప్లుటోనియంవంటి తీవ్రమైన రేడియో ధార్మిక పదార్థాలను అది పట్టుకోగలదు. షికాగో సమీపంలో ఉన్న ఆర్గాన్ నేషనల్ లేబొరేటరీకి చెందిన ఇంజనీర్లు దానిని సృష్టించారు.

—...

సబ్బుల తయారీకి అణు రేడియేషను ఉపయోగం

జెనీవా, సెప్టెం 13

అమెరికాలోని ఎస్సో రిసెర్చి అండ్ ఇంజనీరింగ్ కంపెనీ అణు రేడియేషన్ ఉపయోగించి సబ్బులు ప్రయోగాత్మకంగా తయారు చేస్తున్నది జెనీవా అణుశక్తి సమావేశంలో ఎస్సో శాస్త్రజ్ఞులు ఇద్దరు ఇంట్లోనూ, పరిశ్రమల్లోనూ ఉపయోగించేసబ్బులు మొదలైన పరిశుభ్రపరిచేపదార్థాలకు గామా రేడియేషన్ మూలంగా తయారు చేయటానికిగల అవకాశాలను వివరించారు. సబ్బులు మొదలైనవాటిని తయారు చేయటంలో వినియోగించే విధానాలకయ్యే ఖర్చుకంటే రేడియేషన్ విధానంలో ఎక్కువ ఖర్చు కాగలదని కూడా వారు అన్నారు. అమెరికాలో ద్వితీయ ప్రపంచ మహాయుద్ధానికి పూర్వం ప్రవేశపెట్టబడిన కృత్రిమ సబ్బులు, ప్రస్తుతం అమెరికాలో ఉపయోగించే బట్టలు ఉతికే పదార్థాలలో మూడింట రెండువంతులకు పైగా ఉపయోగింపబడుతున్నవి.

...—

రసాయనిక ఎరువులు

కొనుగోలు నిమిత్తం ఋణాలు

హైద్రాబాదు, సెప్టెం 13

దిగువ పేర్కొన్నవంటల సందర్భంలోకూడా ఆంధ్ర ప్రాంతంలో అమలు జరుగుతున్న అధికంగా ఎరువులవాడకాన్ని ప్రోత్సహించే పథకం క్రింద రసాయనిక ఎరువుల కొనుగోలు నిమిత్తం రైతులకు ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది:-

7-5-1958 తేదీగల వ్యవసాయ శాఖ జి ఓ నెం. 987 లో పేర్కొనబడని ఇతర వ్యాపార పంటలు: పొగాకు, ప్రత్తి, మిర్చిపంటలతోసహా ఒక్కొక్క వ్యక్తికి రు. 500 గరిష్ఠ పరిమితి లోబడి ఎకరానికి రు 35 లు వంతున.

విళంబి సం॥ భాద్రపద శుక్ల పా
ప 2-4 ఉ ఘ 2 24
రా. వ. 9-57 మొ: 11-22వరకు
(శాలివాహన శకము: 23-6-1880)
1958 సెప్టెంబరు 14 ఆదివారము.

విళంబి సం॥ భాద్రపద శుక్ల విదియ
ఉ 10-34 హస్త ప 11-48
రా వ. 6-57 మొ; 8-23 వరకు
(శాలివాహన శకము: 24-6-1880)
1958 సెప్టెంబర్ 15 సోమవారము

ధర్మ ఘర్షణ

"మనిషి హృదయంలో అప్పుడప్పుడు ధర్మ సంఘర్షణ ఏర్పడుతుంది. అంటే ఏది ధర్మమో తేల్చవలసిన సమస్య ఎదురుగా వచ్చినిలబడుతుంది. ఇలాంటి సమయంలో ఏది ప్రధానమో ఏది అప్రధానమో తేల్చలేక హృదయం కలవరంలో మునిగిపోతుంది."

— వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 14

ఆదివారము

అధిక ఆహారోత్పత్తి

ఈనాడు మన దేశము యొక్క ప్రధాన సమస్య అధిక ఆహారోత్పత్తిగడచిన సంవత్సరాలలో యీ మార్గమున జరిగిన కృషి వలన దేశముయొక్క అవసరాలకు అనుగుణమైన సత్‌ఫలితాలు కలుగలేదు. అందుచేత, ఆహారమును యెక్కువగా, మన అవసరాలకు అనుగుణముగా, విదేశాలకు ఎగుమతులను గావించుటకు వీలుగా ఆహారధాన్యాలను ఉత్పత్తిచేయవలసిన కర్తవ్యము యీ రోజు మనమీదకలదు. ఈ కర్తవ్య నిర్వహణ మీదనే మన వివిధదేశాభ్యుదయ ప్రణాళికల విజయము ఆధారపడి యున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఈ మధ్య పార్లమెంటులో యీ విషయమై తీవ్రచర్చలు జరిగినవి. ఈ చర్చలు మనదేశఆహార పరిస్థితికి దర్పణముగా నున్నవి. మొత్తము మీద పంటలను ఎన్నియోరెట్లు ఎక్కువ చేయవలసిన ఆవశ్యకత యీనాడుమన దేశములోనున్నది ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ యీ మధ్య, యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించ వలసినదని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశము పంపినట్లు తెలియుచున్నది. అంతేకాదు, అధిక ఆహారోత్పత్తి కృషి యుద్ధప్రాయిలో జరుగవలెనని సూచించి, ప్రధానమంత్రి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులుస్వయముగా ఆహారశాఖను నిర్వహించవలెనని వారినికోరినట్లు తెలియుచున్నది. ఇందువలన మన ఆహార పరిస్థితియొక్క తీవ్రస్వరూపము స్పష్టముగా కనపడుచున్నది

రాష్ట్రపతి రాజేంద్రబాబు యీ వారము ఒక రేడియో ప్రసంగములోదేశములోనిరైతులు యీవిషయమై ప్రత్యేక కృషిగావించవలెననియు, ప్రభుత్వాలు సంపూర్ణశ్రద్ధ తీసికొనవలెననియు ఆదేశించియున్నారు. భారతదేశము వేలసంవత్సరాల నుండి వ్యవసాయదేశము. వ్యవసాయ కార్యకలాపాలకు అనుగుణమైన సంపద పుష్కలముగా మన దేశములో కలదు. దేశములోని జనాభాలో నూటికిడెబ్బదివంతులు వ్యవసాయమును ప్రధానవృత్తిగా కలిగియున్నారు. అయినప్పటికిని, మనము ఆహార పదార్థాల విషయములో విదేశాలనుండి ఎగుమతులపైన ఆధారపడవలసియున్న దుస్థితిని యెదుర్కొన వలసి వచ్చుట అత్యంత సంతాపకరమైన సంగతి.

భారతదేశములోని పంటను ఇతర దేశాలలోని పంటతో పోల్చినప్పుడు, ఎకరానికి చాల తక్కువపంట పండుచున్నదని వెల్లడియగుచున్నది. రైతుయొక్క అజ్ఞానము, బీదరికము అధిక ఆహారోత్పత్తికి ముఖ్య ప్రతిబంధకముగా నున్నవి. వ్యవసాయ కార్యకలాపాలకు కావలసిన పెట్టుబడి లేకపోవుట, పైరులకు సంభవించు వ్యాధుల నివారణనుగూర్చి అవసరమైన విజ్ఞానము లేకపోవుట, ఆధునిక వ్యవసాయపద్ధతులను అవలంబించకపోవుట, తగిననీటి వనరుల సౌకర్యములేకపోవుట, అతివృష్టి అనావృష్టిబాధలకు గురియగుట మొదలైన ఇబ్బందులనుఎన్నిటినో మనరైతు యెదుర్కొన వలసి వచ్చుచున్నది. ఈ ఇబ్బందులను దృష్టిలో నుంచుకొని, వాని నివారణకు తగిన సహాయము గావించి, రైతుకు వ్యవసాయమునకు కావలసిన సర్వ సౌకర్యాలను సకాలములో కలిగించినచో, మన అధిక ఆహారోత్పత్తి ఉద్యమము విజయవంతముగా ఫలించగలదని చెప్పవచ్చును. ఇందుకొరకు రాష్ట్ర ప్రభుత్వాలు నడుముకట్టి దృఢదీక్షతో పనిజేయవలసి యున్నది.

మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ కర్షకమహాసభలో జాతికి వెన్నెముకయైన రైతు పరిస్థితినిబాగుచేయవలసిన ఆవశ్యకత ఉద్ఘాటించబడినది. ఈ సభలలో రైతులను మరియు వ్యవసాయానికి సంబంధించిన వివిధ సమస్యలను గురించి ప్రముఖులు మరియు ప్రవీణులు ప్రసంగించుట జరిగినది. ఈ సమస్యలను గూర్చి సానుభూతితో పరిశీలించ వలసిన ఆవశ్యకత కలదు. వ్యవసాయము లాభప్రదమైన వృత్తి కావలసిన ఆవశ్యకత ఎంతయో కలదు. ఇందుకు తగిన వాతావరణము మరియు సౌకర్యాలు కల్పించబడుట మిక్కిలి అవసరము.

.. —

ఇక నూరుసంవత్సరాల్లో ప్రపంచజనాభా900 కోట్లు

అమెరికన్ శాస్త్రజ్ఞుని అంచనా

బ్లూమింగ్టన్(ఇండియానా), సెప్టెం 13

2050 నాటికి అంటే ఇక నూరు సంవత్సరాలకు లోపుగానే ప్రపంచ జనాభా మొత్తం 900 కోట్ల వరకూ పెరుగుతుందని ఒక అమెరికన్ వృక్ష శాస్త్రజ్ఞుడు అంచనా వేస్తున్నారు. అమెరికన్ వృక్ష శాస్త్రజ్ఞుల సంఘము 50 వ వార్షిక సమావేశములో కనెక్టికట్‌లోని న్యూహావెన్‌కు చెందిన డాక్టర్ జేమ్స్ జి హార్స్‌ఫాల్ ప్రసంగిస్తూ ఈ తొమ్మిది వందల కోట్ల మందికి అన్నం పెట్టే దెట్లాగా అనేది పెద్ద ప్రశ్న అవుతుందని అన్నారు. ఇంత జనాభాకడుపు నింపాలంటే, సాధ్యమైనంత అధిక పంటలు పండేటట్టు శాస్త్రబద్ధంగా వ్యవసాయం చేయాలని అన్నారు. అతి వృష్టి, అనావృష్టివల్ల కలిగే నష్టాలు అరికట్టాలనీ, అంటే అవి వీలైనంత స్వల్పంగా ఉండేటట్టు చూడాలనీ, తెగుళ్ల వల్ల టీ కాలవల్ల పంటలు నాశనం కాకుండా పూర్తిగా నిరోధించాలనీ అన్నారాయన.

తెలుగు పత్రికలు

లోకసభలో అందజేయబడిన సమాచారం

న్యూఢిల్లీ, సెప్టెం 13

లోకసభలో ఈ క్రింది సమాచారం అందజేయబడింది:

"దేశం మొత్తంమీద ఉన్న 195 తెలుగు పత్రికలలోనూ 145 ఆంధ్ర ప్రదేశ్‌నుంచి, 49 మద్రాసునుంచి, 4 ఢిల్లీనుంచి, ఒరిస్సా, మైసూరు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలనుంచి చెరి ఒకటి వెలువడుతున్నాయి.

తెలుగు పత్రికా ప్రపంచంప్రధానంగా మద్రాసులోనే కేంద్రీకృతమై ఉంటున్నవి. మద్రాసునుంచి ప్రచురణ అవుతున్న పత్రికలకు 1957 లో 3.36 లక్షలు సర్క్యులేషను ఉండగా ఆంధ్ర ప్రదేశ్‌నుంచి వెలువడుతున్నవాటి సర్క్యులేషను 1 56 లక్షలు.

మద్రాసునుంచి వెలువడే 49 పత్రికలలోనూ రెండు దిన పత్రికలూ, 7 వార పత్రికలూ 23 మాస పత్రికలూ కాగా తక్కిన 8 రకరకాలుగా ఉన్నాయి.

127 తెలుగుపత్రికలు వాటిలోఉన్న విషయాల రీత్యా విమర్శగా చూడగా 50 పత్రికలలో వార్తలకి యితర సమకాలిక విషయాలకి ప్రాధాన్యం ఉన్నట్లు తేలింది మన పత్రికలలో తరువాతి అభిమాన విషయం మతం, తత్వములాగ వుంది. ఈ రకవుని 25 వున్నాయి. సాంఘిక సందేశం గురించిన వాటిది మూడో స్థానం, ఇట్టివి పన్నెండున్నాయి.

150 తెలుగు పత్రికలను విమర్శగా పరిశీలించగా వీటిలో 142 బొమ్మలు వేస్తున్నట్లు తెలుస్తున్నది. 86 పత్రికలు వ్యంగ్య చిత్రాలను, 44 పత్రికలు ఇతరమైన రకరకాల హాస్య చిత్రాలను పాఠకులకు అందిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద సమాచారం అందిన 128 పత్రికల విషయం యాజమాన్యం రీత్యా విచారిస్తే 71 పత్రికలు వ్యక్తుల యాజమాన్యంలో 26 సంఘాలు పరంగాను, జాయింటు స్టాకు కంపెనీల ఆధ్వర్యంక్రింద రెండు, పదిహేను వరకూ కంపెనీలుభాగస్వాముల అధికారంలోను, ఐదువరకూ ట్రస్టుల క్రిందనూవున్నట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము చెరి ఒకదాన్ని నిర్వహిస్తున్నవి.

—

అమెరికాలో జనరల్ తిమ్మయ్య పర్యటన

వాషింగ్టన్, సెప్టెంబరు 13

భారత సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ కె ఎస్. తిమ్మయ్య అమెరికా సైనిక కేంద్రాలలో పర్యటన నిమిత్తం సెప్టెంబరు 16 నాటికి అమెరికా చేరుతారు.

జనరల్ తిమ్మయ్య వాషింగ్టన్ ప్రాంతంలో తన పర్యటన ప్రారంభిస్తారనీ, ఇక్కడ సైనికాధికారులతో ఆయన సమావేశమవుతారని అమెరికా సైనిక శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఆయన ఇక్కడ ఉండగా ఆర్లింగ్టన్ నేషనల్ సిమెటరీలోగల అజ్ఞాత సైనికుల స్మారక చిహ్నం సందర్శిస్తారు. వర్జినియా సమీపంలోగల అటువంటి మరొక సమాధినీ, మేరీలాండులో అబర్డీన్ ప్రూవింగ్ గ్రౌండ్; సైన్యం శాలూకు యుద్ధ కళాశాల, ఫోర్టులెస్లీ జెమెక్ నాయర్ కూడా సందర్శిస్తారు.

జనరల్ తిమ్మయ్య పర్యటనలో ఇంకా కార్లయిల్ బారక్సు (పెన్సిల్వేనియా) ఉత్తర కెరోలినాలోగల ఫోర్టు బ్రాగ్; జార్జియాలో ఫోర్టు బెనింగ్; కాన్సాస్‌లో ఫోర్టు లావెన్ వర్త్; న్యూయార్కు. వెస్టు పాయింటు వద్దగల అమెరికన్ మిలటరీ అకాడమీ కూడా సందర్శిస్తారు.

ఈ పర్యటనలో జనరల్ తిమ్మయ్య వెంట లెఫ్టినెంట్ జనరల్ దౌలత్ సింగ్ (భారత సైన్యంలో క్వార్టర్ మాస్టర్ జనరల్); బ్రిగేడియర్ జనరల్ బ్రహ్మదేవకపూర్ (ఇండియా రక్షణ శాఖలో, పరిశోధన అభివృద్ధి కంట్రోలర్) ఉంటారు. వీరి పర్యటన సెప్టెంబరు 28 న ముగుస్తుంది.

—

స్టేటు వేర్‌హౌసింగ్ కార్పొరేషను

వ్యవసాయ మంత్రి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, సెప్టెం 13

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కు రాష్ట్ర వ్యవసాయ మంత్రి పి తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేయడంతో శాస్త్రీయమైన మార్కెటింగ్ విధానంతో వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తోడించినట్టయినది.

వ్యవసాయ శాఖ డైరెక్టర్ రాయ్‌పృథ్వీరాజ్ అధ్యక్షతన ఈ కార్పొరేషన్ డైరెక్టర్ల తొలి సమావేశం జరిగినది. స్టేట్ మార్కెటింగ్ ఆఫీసర్ సి. అన్నా అలైతమ విధులతో పాటు అదనంగా ఈ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడినారు.

గ్రామదాన సభ

నాగర్‌కర్నూల్, సెప్టెం 13

అచార్య వినోబాజీ ఆదేశానుసారము మహబూబునగరము జిల్లాలో గ్రామదానోద్యమాన్ని కేంద్రీకరించి నడుపబడుచున్నది. నాగర్‌కర్నూల్, అచ్చమ్‌పేట తాలూకాలలో రెండు వారముల పాటు శ్రీ కోదండరామరెడ్డి, శేషశర్మ గార్లు పద యాత్ర చేసిరి. యీ కార్యక్రమాన్ని ముగించే సందర్భములో నాగర్‌కర్నూల్‌లో తేది 7-9-1958 న బహిరంగసభ శ్రీ పల్లెర్ల హన్మంతరావు యం. పి. అధ్యక్షతన జరుపబడింది. శ్రీ కోదండరామరెడ్డిగారు ఉపన్యసించుతూ మన దేశములోగల పురాతన సంఘ వ్యవస్థను విశదముచేస్తూ, స్వరాజ్యమువచ్చి పదిసంవత్సరములైనను ఇప్పుడు గ్రామాల అభివృద్ధికిగాను ప్రతిరోజు మూడుకోట్ల ముప్పయిమూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టబడుచున్నను భూములున్నవారు, లేనివారు అనేకమంది యీ ప్రాంతంలో రాత్రిపూట కడుపునిండాభోజనములేకుండఉంటూ ఉన్నారు. యీదరిద్రము పోవడానికి గ్రామస్థులు ఏకమై గ్రామ స్వరాజ్యమును స్థాపించుకోవడమే ఏకైకమార్గమనిరి.

శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు మాట్లాడుతు గ్రామదానమంటే అందరు కలసి సేద్యము చేసుకోవడం, తునకలు తునకలుగా భూములు పంచడము కాదు. గ్రామదానం వల్ల భూములు, వ్యవసాయము, పంటల గురించి గ్రామాలకుస్వయంనిర్ణయాధికారము రాగలుగుతుంది. ప్రభుత్వోద్యోగులద్వారా గ్రామాల అభివృద్ధిని సాధించ తలచుకోవడం భయంకరమైన విషయముగా కనబడుచున్నది. గ్రామస్థులు ఏకమై తమకష్టాలను సమష్టి దృష్టితో ఆలోచించుకొనుటకు కూర్చోవడమే గ్రామదాన సంకల్పం.

అధ్యక్షులగు హన్మంతరావు గారు మాట్లాడుతు భూదానము ఆరంభములోనే వినోబాజీ వ్యక్తిగతభూస్వామ్య వ్యవస్థ పోవలయునని చెప్పిరి. భూమి అందరిదనిరి. ఆస్వరూపమే గ్రామదానం. గ్రామదానంలో చేరనివారి ఆస్తికి భంగంకలిగించే యే వ్యవహారం జరుగరాదు యీమధ్య గుజరాతులో ఒకగ్రామము గ్రామదానంగా రావడము, గ్రామదానంలో చేరనివారి ఆస్తి, పాస్తులకు యేనష్టం చేయమను సంకల్పము కూడ గ్రామస్థులు చేసుకున్నారు. యీదృష్టి ప్రతి గ్రామదానములో రావలె. ఆచార్య వినోబాజీ ప్రవక్తకులై పెద్దల ఆశీర్వాదముతో గ్రామదానోద్యమము నడుపబడుచున్నది. కనుక తప్పక ఫలించుతుంది. ప్రజలు సంతశాలద్వారాగ్రామదానానికి సమ్మతి తెలుపవచ్చునని, ఇటులు చేసి యీ ఉద్యమాన్ని విజయవంతం చేయవలయునని ప్రజలను కోరిరి. నర్సింగరావు గారి కృతజ్ఞతతో సభ ముగిసెను.

.....

పెద్ద డాములపై అంతర్జాతీయ మహాసభ

పాల్గొన భారత ప్రతినిధివర్గ ప్రయాణం

కొత్తఢిల్లీ, సెప్టెం 13

న్యూయార్క్‌లో సెప్టెంబర్ 15 నుండి 20 వరకు పెద్దడాముల గూర్చి జరుగబోయే అంతర్జాతీయ కాంగ్రెస్ 6వ మహాసభలో భారత దేశం పాల్గొనుటకు హీరాకుడ్ డామ్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎస్. తిరుమల అయ్యంగార్ నాయకత్వంలో నలుగురు ఇంజనీర్ల టీము వెళ్ళుచున్నది ఈ ప్రతినిధి వర్గపు మిగతా సభ్యులు డాక్టర్ కె.ఎల్. రావు సెంట్రల్ జల విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యులు ఎమ్. ఆర్. చోప్రా, భాకాడామ్ చీఫ్ ఇంజనీర్ బాలేశ్వరనాథ్ కేంద్ర జలవిద్యుచ్ఛక్తి బోర్డు కార్యదర్శి.

.....

లక్నోలోని పిల్లల మ్యూజియం

హైద్రాబాద్, సెప్టెం 13

లక్నో నగరంలోని మోతిలాల్ స్మారకసంఘం అధ్యక్షులు శ్రీ సి బి గుప్తా గారు, అక్కడి పిల్లల మ్యూజియంలో ప్రదర్శించటానికి అనువైన బొమ్మలు, ఆటవస్తువులు, ఇతర చిత్రమైన వస్తువులు విశాలంగా పంపవలసిందని కోరిన కోర్కెను పురస్కరించుకొని, అటువంటి వస్తువులుకొని, అక్కడికి పంపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5.0 లు మంజూరు చేసింది. ఇది ప్రభుత్వం తరపున విరాళంగా పరిగణింపబడుతుంది. ఈమ్యూజియం కీ॥ శే॥ శ్రీ మోతిలాల్ నెహ్రూ స్మారకార్థం లక్నోలో స్థాపించబడింది.

—

ఎల్లారెడ్డి, సెప్టెం 13

ఎల్లారెడ్డి తాలూకా పంచాయత్ సంఘము ఎన్నికలు జరిగి ఈ దిగువ వారు ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు: ఎల్. కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు: నాగభూషణ్ రావు, ప్రెజిడెంట్: మాణిక్ రెడ్డి, కార్యదర్శి: కె. కిషన్ రావు, జాయింట్ కార్యదర్శి: నారాయణరెడ్డి, సభ్యులు: శాకగౌడ్, నారాయణరెడ్డి, కోక్కొండ బాల్ రెడ్డి, నంగనూరి చిన్నపుల్లయ, ఎల్లారెడ్డి, కాటేపల్లి రామలింగం.

ప్రభుత్వవిధానంతో ముద్రాపకులు సరిపెట్టుకోవాలి

ఆంధ్ర ప్రదేశ్ ముద్రాపకుల తొలి సదస్సులో ముఖ్యమంత్రి సలహా

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

పాఠ్యగ్రంథాల జాతీయీకరణ సాంఘిక సంస్కరణలో ఒకటని ప్రయివేటు విభాగంలోని ముద్రాపకులు ప్రభుత్వపు ఈ విధానంతో తమను సరిపెట్టుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు సలహాఇచ్చారు.

జాతీయీకరణవల్ల కానీయండి లేక మద్యనిషేధంవల్ల కానీయండి కొన్నివర్గాలు అంతకు పూర్వం నుండి అనుభవిస్తున్న సౌకర్యాలను సమష్టి ప్రయోజనాల నిమిత్తం వదలుకొనవలసి రాగలదుఅని సూచించారువీరు.

ఆంధ్రప్రదేశ్ ముద్రాపకుల తొలి సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ వీరు పైసలహా ఇచ్చారు. రాష్ట్రపు అన్నిభాగాలనుండి దాదాపు వంద మంది డెలిగేట్లు ఈ సదస్సుకు హాజరయినారు. ఆలిండియా మాస్టర్ ప్రింటర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శినన్. విశ్వనాథన్ అధ్యక్షత వహించారు.

పాఠ్యగ్రంథాల జాతీయీకరణలో ఇప్పుడే తొలిచర్య తీసుకొనడమైనది. దీనివల్ల ప్రింటర్లు మరియు వర్కర్లపై ఎక్కువప్రభావంపడబోదు. ప్రభుత్వం పాఠ్యగ్రంథాల తమ ప్రెస్‌లందు ముద్రించవలసి వస్తున్నదంటే అది గూడా తప్పనిసరి. తన కార్మికులకు అది పనిచూపాలికదా? పూర్వం ప్రభుత్వం పుస్తకాల ప్రిన్ట్ కైరీ చేసేది సెలక్టుచేసేది. ఇప్పుడో ఒక్క అడుగు ముందుకువేసి ప్రచురిస్తున్నది గూడ. ప్రభుత్వం ఈవిధంగా విద్యను కంట్రోలు చేస్తున్నదన్న వాదనపై ప్రభుత్వం ఈ జాతీయీకరణ ఫలితాల జాగ్రత్తగా గమనించి అవసరమైనచో దీనిఉపసంహరణకు వెనుదీయదు అని అన్నారు ముఖ్యమంత్రి.

ప్రజాస్వామ్య వ్యవస్థానిర్మాణంలో దేశంలో ప్రభుత్వపు అచ్చు పనులు పదింతలు పెరిగినవి. ఓటర్ల పట్టికలు, రాష్ట్రశాసనసభలు మున్సిపాలిటీలు గ్రామపంచాయత్‌లు ముద్రాపకులకు తగు వ్యాపారాన్ని కల్పించినవి. ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యంగా ప్రింట్ చేయగల తగినన్ని ప్రెస్‌లు లేనందుకు ముఖ్యమంత్రి తమ విచారాన్ని వెల్లడించారు. ప్రభుత్వపు అచ్చుపనులకు పెండర్ల లోటేబదులు షెడ్యూల్డురేట్ల ఏర్పరచాలన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి నిరాకరించారు కాంట్రాక్టర్ల మధ్య పోటీఉంటే ప్రభుత్వం ఏమీ చేయజాలదని తక్కువరేట్లే దానికి కావాలని అన్నారు.

ఎస్. విశ్వనాథన్ తమ అధ్యక్షప్రసంగంలో ముద్రణపరిశ్రమకు అవసరమయిన యంత్రపు విడి భాగాల దిగుమతి వరకయినా ప్రభుత్వం తన దిగుమతి విధానాన్ని ఉదారంగా కొనసాగించాలని ప్రభుత్వం యీ కొద్ది సౌకర్యాన్ని కలిగించనిచో ఇప్పుడు దేశంలోగల ముద్రణాయంత్రాలు ఎక్కువకాలం మనలేవని అన్నారు

క్రొత్తమిషనరీని కొనుక్కొనేందుకు ప్రింటర్లకు ప్రభుత్వం అప్పుల ఇవ్వాలని ప్రింటింగ్ మిషనరీ సరియైన స్థితిలో లేనిది ముద్రణ నాణ్యంగా ఉండబోదని అన్నారు పేపర్ సప్లయి సరిగా లేదని ఇక్కడి పేపర్ మిల్లులు మంచిరకం కాగితాన్ని ఉత్పత్తి చేయడంలేదని వివరించారు.

ఆహ్వానసంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ ఆచార్య స్వాగతోపన్యాసమిచ్చారు.

—

సెంట్రల్ గోదాముల నుండి గోధుమనిల్వల మాయం

నగర పోలీసులచే దర్యాప్తు ప్రారంభం

హైద్రాబాద్, సెప్టెం 13

ఘట్కేశ్వర్‌కు సమీపంలోగల మౌలాలీలోగల సెంట్రల్ స్టోరేజి గోదాములలో ఉంచబడిన గోధుమ చాలాభాగం మోసపు పద్ధతులపై కాజేయబడుతుండటాన్ని నగరపోలీస్ దర్యాప్తు చేస్తున్నది

ఈమధ్య ముఖ్యార్ గంజ్‌లోని ఇద్దరు వ్యాపారస్తులనుపోలీసులు పట్టుకొనగా వారు ఒకటన్ను పర్మిటుపై ఆరుటన్నుల గోధుమల కాజేసినట్టు తేలినది.

— —

అక్టోబర్ 31 న సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

హైద్రాబాదు, సెప్టెంబర్ 13

ఆంధ్రప్రదేశ్ ప్రారంభ దినోత్సవ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకై చార్‌మినార్ నుండి నిజామాబాద్ రూట్ 104 మైళ్ళు నిర్ణయింపబడినది. ఈ పోటీ అక్టోబర్ 31 న జరుగుతుంది

గోవధ నిషేధానికై ప్రదర్శనలు

రాష్ట్రముఖ్యమంత్రి నిరసన

హైద్రాబాదు, సెప్టెం 13

గోవధ నిషేధంకొరకై కొందరు ఆందోళనాత్మక విధానాన్ని అనుసరించడాన్ని ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి నేడు విమర్శించారు.

ప్రింటర్స్ కన్వెన్షన్ సందర్భంగా శ్రీ సంజీవరెడ్డి తమ అధికార నివాస గృహంముందు దాదాపు అయిదువందలమంది నేటి ఉదయం జరిపిన ప్రదర్శనల ప్రస్తావిస్తూ ఆందోళనలు తెదరింపులకు లోబడి ప్రభుత్వం నిర్ణయాలు చేయబోదని స్పష్టంచేశారు. మత లేక వర్గ ప్రాతిపదికగా కాక ఆర్థిక పరంగా ఇట్టి అంశాల పరిశీలించాలనిఅన్నారు.

ప్రజల సంపదల అభివృద్ధికి ఆవులను ఎద్దులను రక్షించాలని కోరేవారిలో తాము ఒకరమని తెలిపారు. రాష్ట్రశాసనసభ సెలక్టు కమిటీ ముందు ఈ విషయమై ఒక బిల్లు ఉండనే ఉన్నదని సూచించారు. ఇట్టి ఆందోళనలు ఆలించేదానికి భిన్నంగా ఫలితాలఇచ్చే ప్రయత్నం కలదన్నారు.—...

సాయుధ ఘర్షణలో ఒకరి మృతి

హైద్రాబాద్, సెప్టెం 13

కర్నూలు జిల్లా నంది కొట్కూర్ తాలూకా వెల్గోడ్‌గ్రామంలో ఇటీవల బి. వెంకటరెడ్డి మరియు ఇంకొక నలుగురు జరిపిన కాల్పులఫలితంగా నంగేసుల వెంకటన్న అనుఆతను గాయపడి కర్నూలు ఆసుపత్రిలో చేర్పబడగా ఆతను మరణించాడు.

గోవధ నిరోధానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రావాలి

పండిత్ హరదేవ్‌షాహి అభ్యర్థన

హైద్రాబాద్, సెప్టెం 13

గోహత్యా నిరోధ సమితి కార్యదర్శి పండిత్ హరదేవ్‌షాహి ఆంధ్రప్రదేశ్‌లో గోహత్యా నిరోధానికి తక్షణమే చేయబడవలసిన ఆవశ్యకతను వివరించారు.

నిన్నవీరు హైద్రాబాదుకు వచ్చారు ఒక ప్రకటనలో షాహి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగోహత్యా సమస్యపట్ల ఎక్కువశ్రద్ధను కనబరుస్తూ లేదని ఇది ఈ విషయమైన తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహించుటలోవిఫలమైనదనివేర్కొన్నారు. రాష్ట్రశాసనసభ సెలక్టుకమిటీ ముందు గోహత్యా నిరోధానికై ఒక బిల్లుకలదు. ప్రభుత్వం దీనిపై శ్రద్ధను కనబరచినచో ఇది శాసనంకావడానికి ఎక్కువ ఆలస్యం జరుగదోదని వీరు అభిప్రాయ పడినారు. గడచిన 18 నెలలనుండి ఈబిల్లు సెలక్టుకమిటీ ముందున్నది. యు. పి. ప్రభుత్వం గోవధ నిరోధానికై శాసనాన్ని చేయడంలో కనబరచిన శ్రద్ధను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగూడా కనబరచగలదని తాము ఆశిస్తున్నటుల శ్రీ షాహి తెలిపారు.

...—

న్యూసైన్సు కళాశాల "లలితకళల సమితి"

హైద్రాబాద్, సెప్టెం 13

న్యూసైన్సు కళాశాల లలిత కళల సమితి 12వ తారీఖు సెప్టెంబరువాడు ప్రారంభింపబడినది. ఈ సమితికి ప్రెసిడెంటుగా హెచ్ సుబ్రహ్మణ్యం(బి.ఎస్. సి) సెక్రటరీగా వై సి. కొండలరావు (బి ఎస్ సి.) ఎన్నుకొనబడినారు. వోకల్ మ్యూజిక్ సెక్రటరీగా ఎమ్. వి. శాస్త్రి అసిస్టెంటు సెక్రటరీగా అలీమ్, సెక్రటరీగా కొండలరావు తాత్కాలిక సెక్రటరీగా రాఘవన్ ఎన్నుకొనబడినారు. ఈసమితికి దివాకర్ల వెంకటావధానిగారు ప్రారంభోత్సవము చేసినారు.

ఈ గొప్పవేలం అమ్మకమును తప్పక దర్శించుడు!

హైద్రాబాద్, అబిడ్ రోడ్‌లోని మూసా బిల్డింగ్‌వద్ద

నేడు సా॥ 1-0 గం॥ కు ప్రారంభించబడును.

హైద్రాబాద్ ప్రముఖ నవాబులు సేకరించిన అమూల్య వస్తువులు ప

జమిడిపాటి వారికి శ్రద్ధాంజలి :

తెలుగువారికి కామేశ్వర్రావు స్మృతి చల్లగాలిపై పులుగుకూత, పూలవాసన

మా గురువు

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు

మా గురువుగారు - కామేశ్వర రావుగారు - మొన్న ఆగస్టు 29వ తేదీన మమ్మల్ని విడిచి వెళ్ళిపోయారన్న వార్త నాకు దుస్సహమనిపించింది. ఎందువల్లనో ఆయనకు మృత్యువు ఉంటుందని నాకెన్నడూ అనిపించలేదు. సుజనసలను రెక్కల మీద మోసుకని వచ్చేగాలి కెరటం లాగ, హాస్యోక్తులనువీస్తూ, ప్రయాణం చేస్తూనే ఉంటారనుకున్నాను. ఆయన శిష్యులందరకూ నాలాగే అనిపిస్తూందనుకుంటాను. శిష్యులం అందరమూ ఆయనకు ప్రియులం, నేను కొంత దగ్గరవాణ్ణి. ఆయన నిర్యాణంవల్ల, ఎంత కెలితి యేర్పడింది, మా తీరిక్కాల్లో !!!

ఎన్ని యేళ్ళయిందో ఆయన మన్నెధిని చదువుకొని రాజమహేంద్రవరం వీరేశలింగం హైస్కూలులో-మూడేళ్లు యేళ్లు అయిందనుకుంటాను. మాకు గణితశాస్త్రం నేర్పేవారు. ఆయన నోట అంకెలుకూడా హాస్యం పోసుకనిపించేవి. పాఠం పానుతుంటే, పిల్లవాడలాలుదొర్లేవి. అయితే పాఠ్యాంశక్కలిగింత, మనస్సు నిండా పులకింతలేసేది. అయితే, మాటాడూ, ఉదాత్తకూ ఎన్నడూ లోటం తప్పేదికాదు. ఆయన వర్తన నియమబద్ధమైనది. ప్రశస్తిగల ఆయన శ్రామం. ఆయన జ్ఞానం భద్రపరచడంలో గోదావరి నిండైనది. కాని ఆయన మనస్సు నవనీతం.

ఎంతకో విద్యార్థులున్న తరగతిలో శిష్యుడిమీద అందరకూ పాఠం చెప్పుతూ మళ్ళీ వరిగి ఒక్కరిని ప్రత్యేకంగా శ్రద్ధతో అధ్యాయంగా కనిపెట్టేవారు కామేశ్వరరావుగారు. తేనెటీగ ఆ శిష్యులలో ఎవరయినా తోరణంగమీద తుమ్మెదలుగా నిలుచుకొనితే, పరమానందం పొందేవారు. మనుగడ నిత్యతుల్యుడు. శిష్యుడు కుమారుడు వంటివాడు గదా! అన్నవాడుం అయనకు ఎంతయినా ఋణపడిఉన్నాం. తరువాత తరువాత మాకుపంక్తి సంబంధమైన బంధాలుకూడా యేర్పడ్డాయి. ఆంధ్ర ప్రదేశంలో సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీల నిర్మాణం జరగాలని ఎప్పటిమంచో ఉత్సాహపడేవారాయన. వాటి నిర్మాణముకూడా ఆయన చూడడం కాటిలో ఆయన నమ్మలు కావడం కూడా జరిగింది. అది నాకు కొంత సంతృప్తినిస్తుంది.

ఆయనకు తీవ్రమైన వ్యాధి వచ్చిందని విన్నాను. విశాఖపట్టణం అనుమర్తిలో ప్రత్యేక వార్డులో ప్రవేశపెట్టాను. ఆ సమర్తిలో వైద్యులు శ్రమించి, వారికి సౌధ్యం కలగజేశారు. చికిత్సకై వెళ్లాళ్ళ క్రితం చూడ్డానికి వెళ్ళాను. వైద్యులు వ్యాధి కదరడం దుర్లభం అన్నారు. వారితో అన్నాను, "మిమ్మల్ని త్వరలో డిస్ చార్జి చేస్తారు" అని. "డిస్ చార్జి చేయడము యేమో కాని అంతకుముందు గట్టిగా చార్జి మాత్రం చేస్తాను ఇది స్పెషల్ వార్డు కనుక" అని ఆయన నవ్వుతూ అన్నారు నాతో.

నాకు వెంటనే రెండు భావాలు తోచాయి. "ఎట్టి ఆస్తికుడు కాకపోతే, భగవంతునిలో అచంచలమైన విశ్వాసం లేకపోతే, 'ఎవర్ అండర్ ది గ్రేట్ టాస్క్ మాస్టర్స్ ఐ' అన్నట్లు, ఆ దండధారి యెదుట నిర్భయంగా నిలబడేవాడు కాకపోతే, కృత్యకృత్యుడుగా ఉండికూడా అంత హాయిగా ఛలోక్తులు విసురుతూ ఉంటాగాయన" అని శిలకమూర్తి లక్ష్మీనరసింహం పంతులు గారు ఇలాఉండేవారని చెబుతారు.

రెండోది- రోగ దుఃఖాలతో నిండిఉన్న ఈ లోకమే వైద్యశాల అయినట్లూ, జ్ఞానికి [illegible] దినచార్జి చేయడమే తక్కువ అయినట్లూ, తన వాటి విలువ కట్టి చార్జి చేసి భగవంతుడున్నట్లూ, కామేశ్వరరావుగారు నమ్ముతున్నారా అనిపించింది నాకు.

కామేశ్వరరావు గారు మంచి ఉపాధ్యాయులు మాత్రమే అయితే మన్నుణ్ణి అయినా, తెలుగు పాఠకి ఈ మాటలు వినిపించే అవకాశము ఉండేది కాదు. గొప్ప ఉపాధ్యాయులు ఇంకా ఉన్నారు మన దేశంలో. మా గురువుగారి నిర్యాణము వల్ల నా మనస్సులోనే కెలితి ఏర్పడలేదు. నేటి ఆంధ్ర సాహితీ లోకంలోకి కెలితి యేర్పడింది.

పండిత సదస్సులలో, ప్రసంగ వేదికలపై అయనసింహ గూడబోయేవు గదా! ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో నేటి కాలం స్వర్ణయుగంగా చేసిన ప్రముఖులెందరో సమకాలీనులు మన తెలుగుదేశంలో ఇన్నిరోజులు. వారిలో మా కామేశ్వరరావుగారు ఒకరు. ఆయినా, ఆయనలో ప్రత్యేకతఉంది. భక్తితో తల వంచుకుని, అనురాగంతో దుఃఖిస్తూ, వారికి యీ శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాను.

స్నేహితుడు

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి

చాదాపు సలభై ఐదేళ్ళ క్రితం సహాధ్యాయులం, నేనూ, కామేశ్వరరావూనూ ఇన్నేళ్లూ స్నేహితులం. ఆయన ఇంక కనపడడంలేదు, మన మన్సులో దీనులవుతుంది. కొన్ని విషయాలు గుండెలు బ్రద్దలు చేస్తాయి. కాళిదాసు చెప్పినట్లు, 'పెద్ద పిధాన్ని రాని మొలకలాగ, ఒక్కొక్క శోక శంకువు లోపల దీనస్తూ' ఉంటుంది. ఎలాగో ఒకలాగ హృదయ శకలాలు అతికించుకుని బ్రతుకీడ్చుకుని పోవాలి. మరికొందరితో ఎడతాటు తీయని స్మృతులు మిగిలిస్తుంది. అని అప్పుడప్పుడు మన మన్సును తాకి నిమురుతాయి. చల్లగాలిపైన పులుగు కూతలాగ, పూలవాసన లాగ, తెలుసువారికి కామేశ్వరరావు స్మృతి అలాగ నిలుస్తుంది.

చదువుకునేటప్పుడు పాడేవాడు ఆయన. ఆయన ఒకచోట వ్రాశారూ,— 'అప్పుడు నేను పాడితే సాధారణంగా ఎవరికీ నుస్తీ చేసేది కాదు" అని. నికానికి బాగాపాడేవాడు. కాని మాట్లాడడం మహా తక్కువ, కొండలా కూచునేవాడు, గంభీరంగా. ఆ కొండలోనుంచి చల్లని నీటి చెలమ, తెల్లని నవ్వు మరుగులలో ప్రవహించుకుంటూ వస్తుందని అప్పుడు మాకు తెలియదు.

ఆయ వది యతు పట్టుదల, రాతి పంతం. ఎప్పుడూ ఇంతే. ఒక విషయంలో లోతుపాతులు తెలుసుకునేదాకా వదిలేవాడు కాదు. కాసనుకున్నది సత్యం అని తేలిందో, దాన్ని ఇనప పిడికిలిలో పట్టుకుని, లోకం అ. కాదన్నా, ఔనని చూపేవాడు. నలభై ఏళ్ళ వైపూటు- ఆయన సుడిదేవు ఎ. మ్. ఎ. "ఆంధ్ర కవిత్వం ప్రత్యేక కళకాదు, మీ సంగీత రాగాలనుంచి విడివడితే దానికి జన్మ లేదు" అన్నాట్ట. దానికి ప్రత్యేకతఉందని కామేశ్వరరావు నమ్ముకం. ఆతర్కం. పూర్వాంధ్ర కావ్యాలు అన్నీ ఒట్టి పటాలు. వాటి రక్తులన్నీ తెలుసుకుని, సంగీత శాస్త్రంమీద పట్టాడు తనకవసరమైనవి, దానికి సంబంధించినవీ, గుట్టు మట్టులు క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. 'ఆంధ్ర కవిత్వం ప్రత్యేక కళ, దాని రసం పీల్చ్యడానికి సంగీతం అవసరం లేదు. అది అడ్డుకూడాను' అని చెల్పాడు. తేల్చి, ఉపన్యాసపరిషత్కార్యాలు చెల్లపిల్ల పేరుకట శాస్త్రిగారివంటి ఉద్దోలుల దగ్గర రాశి, నిలబడ్డాడు, చివరకు, ఎవ్వరూ కాదనలేకుండా "ఆంధ్ర వాఙ్మయ పద్య పరిశీలనం" అనే అమోఘమైన అమూల్య గ్రంథము తయారు చేశాడు. ఏం చెప్పినా చక్కచ్చి. కాను చెప్పుతున్నది తనకు నమ్మకంగా తెలుసు కనుక, నిజ కనుక.

ఆ మాట్లాడ్డంఉండేది! నవ్వకు, గ్రుచ్చేడు! కనుబొమ్మలు ముడుచుకున్నట్లుండేది. కళ్ళల్లో మాత్రం చురుకుదనమూ. కొంటెతనమూ, నవ్వూఉండేవి. అతని సంభాషణలు వింటూంటే కాలం తెలిసిపోయేది; ఉదయం మధ్యాహ్నం, మధ్యాహ్నం సాయంత్రం అయ్యేవి. మన సమాజంలోని వ్యక్తులూ, వార్తల మాటలూ, చేతలూ, ఘట్టాలూ, తిక్కన, శ్రీనాథుడూ, సూరన, రామకృష్ణ కవుల పద్యాలూ, వాళ్ళ హాస్య రచనలూ, ఎన్నో ఆ మాటల్లోకి దొర్లుకుని వచ్చేవి.

కొందరు - కొండరేమిటి, అందరూ- రచయితలు- ఉత్తమోత్తమ మాడ్లాడేటప్పుడొక భాషా, ఉపన్యాసాల దంచేటప్పుడొక భాషా, గ్రంథాలు వ్రాసేటప్పుడొక భాషా ఉపయోగిస్తారు. ఈయన మూడింటికీ ఒకే భాష వాడతాడు. అలా చేసి నవ్విస్తాడు, ఘంటా చెడకుండా. అంటే, ఉపన్యాసం ఇచ్చేటప్పుడు విరిచినుకుపోడు. వ్రాసేటప్పుడు మరీ విసనుకుపోడు. అన్నిటిలోనూ సమాన టిమా, ఆకర్షణా, ఉండేవి. ఆయన గొప్ప వక్త. ఆయన ఉపన్యాసంలో మూడు, నాలుగు శక్తులుండేవి.

ఒకటి- ఎంత పెద్ద విషయాన్ని అయినా తేలిగ్గా తేల్చేయడం- చాలా మామూలు మాటల్లో. కులాసాగా, జాతీయంగా. కొందరు చప్పు సంగతులు కచ్చినా తెలియనట్టూనూ, చప్పగానూ చేస్తేస్తారు. అయితే, ఆయన ఆ మాటలు ఎలా ఏరేవాడో, జీవమూ, రుచీఉన్నవి పట్టుకొని వదిలేవాడు. "పద్యానికి రాగం తొడిగి వినిపించడం" అనడానికి "తద్యం రాగం మిళాపు చేసి వడ్డించడం" అనేవాడు. "యతి ప్రాసల దగ్గరా. పాదాంతాన్నీ, ఆనకూ పద్యం చదవడం" అనడానికి "పాదాంతాన్ని మనాంచేపో, బైతాయించో, చదవడం" అనేవాడు. దాని వల్ల మనస్సుకు చక్కచ్చిగింతా కలిగేది; చేత్తో బాగా చురచి చెప్పినట్లూఉండేది. ఇంకోటి- కాను చెప్పేదానికి సంస్కృతము మంచో, ఆంగ్లంమంచో సాధారణంగా కొటేషన్స్ విసిరేవాడు కాడు. అలాంటి "బోటు; పోటీ, పొపు అతనికక్కరలేదు. చెప్పే దానిలో తనకు నమ్మకంలేకపోతే తప్ప, అలాంటిఅలంబనా లెందుకు?" వక్కు తోముకో అని చెప్పడానికి కూడా కొందరికి ధీమా చాలకో, అలా మనల్ని హడలెత్తించడానికో, నీర్వాణంలోనూ, దొరల భాషలోనూ సూక్తులు దొర్లిస్తారు" అన్నారు ఒక సారి. అందువల్ల ఆయన ఉపన్యాసిస్తుంటే, "నేను యెంతవాణ్ణో చూడు, ఎంత చదివి పారేశానో, అఖండుణ్ణి. మెచ్చుకోరేం నన్ను" అన్నట్టుండేదికాదు. "నే చెప్పేది ఎంత నిజమో!" అన్నట్లనిపించేది. ఇక మాట్లాడేటప్పుడు, ముక్కూ, కన్నూ, నోరూ కొంటెగా కాస్త అభినయించేవి. ఆ అభినయములో సజాల్ చేయడం, ప్రశ్నించడం, పలికించడం, పరిహసించడం అన్నీ ఉండేవి. కాను నవ్వేవాడు కాడు. మిత్రుల గోష్ఠిలో నవ్వ ఉప్పుడు మాత్రం గొరంతా విప్పి నవ్వేవాడు.

మన దేశంలో మంచి వస్తువును పేర్చిమీద లెక్కపెడితే, వారిలో కామేశ్వరరావుగారు ప్రముఖుడుగా తేలకాడు.

సైదోడు

శ్రీ మునిమాణిక్యం నరసింహారావు

కామేశ్వరరావుగారు మరణించారు. ఆయనకు మరణం లేదు. మానవ హృదయ నిర్మాణం ఇల్లాగే ఉండి చదువుకున్నంత కాలము మానవుల హృదయాలలో ఆయన పరిఢవిల్లుతూ మనకు కనపడుతూనే ఉంటుంది.

తండ్రి కుమారునిలో జీవించి ఉంటాడు. అల్లాగే, కామేశ్వరరావుగారు భాగ్య, పద్యకావ్యాలు, శతకోవం, మా లోకం, కాన్యయ్యలలో జీవించిఉంటాడు "త్యాగరాజ ఆత్మవిచారం, "ఆంధ్ర నాటక పద్య పరిశీలనం" ఆయనను మన ముందు నిలబెట్టి చూపిస్తూ ఉంటవి. ఆయనకు మరణం లేదు.

ఆయన వ్రాసిన మూడైన పుస్తకాలూ మూడైన నోళ్ళలో ఆయన నామ సంకీర్తనము చేస్తుంటే ఆయనకు మరణం యేమిటి?

ఆయన రాక్కడబడితే అక్కడ హాస్యాన్ని చూడగలిగినారు. తండ్రి దర్శన మాత్రాన కళ్ళాకరము పొంగి గంతులు వేసినట్టు, వికృత దర్శన మాత్రాన ఆయన దేహం పులకలెత్తేది.

ఏదో మీటింగు జరుగుతున్నది. మేము ఇద్దరమూ ఒకచోట కూర్చున్నాము. మీటింగుకు రాలేక పోయినవారి ఉత్తరాలు చదువుతున్నారు. పెద్ద ఉద్యోగి అయిన అధ్యక్షులవారే రాలేదు." అనివార్యమైన కారణాలవే వారు ఈ సభకు రాలేకపోయినారు' అని చదివారు. అందరూ చప్పట్లు కొట్టారు.

ఈ చప్పట్లు వినడంతోనే కామేశ్వరరావుగారు విరగబడి నవ్వారు. వారు తోచలేదు. కాని, అంచులో ఏదో వికృతి ఆయనకు కనపడ్డది- ఎందుకు నవ్వుకారూ అన్నారు. అధ్యక్షులవారు రాకపోతే, వాళ్ళంతా సంతోషించి చప్పట్లు కొట్టడం ఏమిటి? అన్నారు.

మన చుట్టూఉండే మనుష్యుల ప్రవర్తనలలో, మాటలలో, జరిగే సంఘటనలలో, మనకు గోచరించని అసంగతము, హాస్యజనక వృత్తాంతం ఆయనకు గోచరించేది - ఆయన హాస్యచేత్త కాబట్టి.

ఇల్లు అద్దెకు యిప్పుకోవడంలో హాస్యము ఆయనకు కనపడ్డది. అద్దెకొంప అంటే గృహ యజమానికి ఒక్కడికే అంతవరకు చాలీ చాలకుండాఉండేది ఇల్లు. హఠాత్తుగా వారికి తెగ ఎక్కువైపోయి, అందులో వారికి అసహ్యంగాఉండి, నివాసయోగ్యం కాకపడేదీ, అద్దె ఇచ్చే వరకుమీద, ఇంకొకరికియ్యాలనిపించేదీ, ఇల్లులేక ఇంటిలోని కొంత భాగానికి అద్దెకొంప అంటారుట. ఒకరి కాలుకు కొంప మరి యొకరు, ఆ ఒకరికి అసహ్యం కలిగిన తత్క్షణం ఖాళీ చేయగల పద్ధతిని కాక్కాలికంగా అనలుకు మోసం రాకుండా వాడుకుంటూ, అట్లా వాడుకొన్నందుకుగానూ, మరకు ప్రకారం ఆ ఒకరికి, అంటే గృహ యజమానికి, రొట్టెంరూపాయ ఇంత అని దాఖలు చెయ్యవలసిన ప్రతి ఇలంబిందే, దాన్ని అద్దె అంటారు, అని ఆయన వ్రాశారు.

సామాన్యమైన "అద్దె ఇల్లు", "అద్దె" అనే మాటల్లోంచి యింత స్వారస్యము పిండగలగడము యంగా ప్రతిభతోకూడిన విషయజ్ఞతే!

"డైరెక్టు మెథడుయొక్క తత్వము యేమిటంటే, తెలియని భాష నేర్చుకోవాలంటే, తెలియకుండా మాట్లాడుతూ ఉంటేగాని బాగా తెలియదు"

ఆయన మరో పుస్తకంలో అన్నారు, ఆంధ్ర కవయితలు బ్రతికున్నంతకాలము దచ్చినట్లుండి, చచ్చిన తరువాత బ్రతకడం మొదలు పెడతారూ అని.

కాని, పైవాక్యం కామేశ్వరరావుగారి జీవితానికి వర్తించదు హాస్య కల్పన విషయంలో వారి ప్రతిభను ఆంధ్రులు గుర్తించారు. వారికి జరుగవలసిన గౌరవ మర్యాదలు జరిగినవి. ఆయన బ్రతికిఉన్నన్నాళ్ళూ రాజులాగ ఉన్నాడు. మరణానంతరం మహరాజులాగ బ్రతికి ఉంటాడని నా నమ్మకం. ఆయనకు మరణము లేదు. ఆయన స్వర్గానికి వెళ్ళి ఉంటాడు- స్వర్గం అంటూ ఉంటే, అక్కడ 'దివిజ కవివరు గుండియల్ దిగ్గురనగ' అని శ్రీనాథుడన్నట్లు, కామేశ్వరరావుగారు అక్కడ ఛలోక్తులను విసురుతూ, హాస్యోక్తులను విసురుతూ ఇంద్రుణ్ణీ, వాళ్ళనీ నవ్విస్తూ ఉంటారని నా నమ్మకం.

(ఆలిండియా రేడియో, హైద్రాబాదు సౌజన్యంతో)

మనిషి - మహర్షి

— రచన —

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

38

పెరిగి పెరుగని
గోరక దొరికిన
పశుగణాలికి
పశమ సంబ్రమె-
పెంచి పంటల
తించి దొరికిన
పెండ్లిబంతుల
తించి దొరికిన
తిండికైతే
బండికట్టే
దండువిడిసే
తిండిపోతుల
కెంతలెంతలొ
సంతసములగు-
గానిగా యెడ
బాపిపోయిన
మగలుమగలుగ
మగుడివచ్చిన
మతివ్రతలొ
పతివ్రతలకు
గాత్రపర్వము
నేత్రపర్వ
మై - తరించగ
అవతరించిన
స్వర్గమఖము - ని
నర్గమై
దెందమత్యా
నందమయమగు-
పమిమికాంతుల
వనల నెనగుమ
మంచి మేలిమి
మించు బంగరు
అలంకారము
లన్నవెదపై
కొస్తురమ్మన
నిస్తులమ్మగ
అంతమెవయని
సంతసాన - అ

39

అల్పబుద్ధుల
కల్పితములొ
జల్పితమ్ము ల
నల్పపాపపు
కథలు గాథలు
కథితములుగా
ప్రథితమై హృది
వ్యథలు పెంచిన
మధన పదకయె
బుధుడనై - పర
కాంతలను - ఏ
కాంతలను - ఏ
కాంతమందును
అంతరాత్మ న
సంత గౌరవ
మల్లిబిల్లిగ
అల్లుకొనగా
ఉల్లమున తన
తల్లులని - భా
వించవలె - శా
వెంచవలె - ధ్యా
నించవలె - సే
వించవలెనోయ!
కంచుగోచి
లుంచవలెనోయ!
చంచలత్వము
త్రుంచవలెనోయ!
మంచితో - రా
ణించవలెనోయ!

ఓయి మనిషి!
ఓ మనిషీ!

40

పిడికెడైనను
పిడుచ దొరుకక
డొక్కలెండే
చిక్కిరానీ
కడుపుమాడ్చ
కరువెరానీ
కట్టికుడిపే
కాటకమ్మొక
కాటకియెయై
గాటముగ విను
చెట్టవట్టిన
పట్టిపీడిన
పరుల సొమ్మును
అరయకుండగ
ఒరుల సొమ్మును
అరులదుమ్ముగ
యిరుల బొమ్మగ
చెరల నెమ్మిగ
నమ్మి - పాపా
ణమ్ముగాగను
తమ్ములమ్మున
తమ్మఅకుల
ఉమ్మియని - నీ
నెమ్మదిని - పరి
కించవలె - వా
రించవలె - త్యజి
యించవలె - కాం
క్షించవలెనోయ!
ఇంచుకయుతల
వంచవలదోయ!
కొంచెమును - యో
చించవలదోయ!
వంచనగ - వే
రించవలదోయ!

ఓయి మనిషి!
ఓ మనిషీ!

(సశేషం)

పెద్దకథ :

రెండు సత్యాలు

మూలం :- శ్రీ ఎక్బాల్ ఫర్హత్ బజ్మీ

స్వేచ్ఛామనుకరణ :- చూపాటి సంపత్కుమారాచార్య

రఘు మూడవ ఫారం సర్టిఫికెట్లో యిల్లు చేరటం, తండ్రికి మహానందం కల్గించింది. వెంటనే తహసీల్దారుగారింటికి ఒక అప్లికేషనుతోపాటు కోడిపెట్టల్ని కూడా జతపర్చి దాఖలు చేసి కొని "మా అబ్బాయి..." అని సగగటుం, ఆయన తల పూపటంకూడా జరిగిపోయింది. కాని తహసీల్దారు గారుఏం చేస్తారు? ఉన్న ఒక్కఖాళీలోనూ ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు అయిన అభ్యర్థిని కలెక్టరుగారే స్వయంగా అపాయింటెంట్ చేసేస్తే?! ఇక మూడోఫారంవాడికి చప్రాసీ వుద్యోగంసూడా దొరకదని నిర్ధారణ అయ్యాక, రఘు పట్నం పోయి ఎస్. ఎస్. ఎల్. సి. చదవటానికి నిశ్చయించటం, తండ్రి వున్న కాస్త పొలం అమ్మటము ఒకేసారి జరిగిపోయాయి!.

పట్నంలో చదువు రఘూకు ఆనందాన్ని యివ్వకముందే పొలం, ముసలి తండ్రి కాస్తా పరలోక ప్రయాణం చెయ్యటం జరిగింది. రఘు మొదట చాలా ఏడ్చినా తన తలమీద నిరంకుశంగా రాజ్యం చేసే శక్తి యిక లేదుగదా అని సంతోషించక మానలేదు. అంతో, యింతో మిగిలిన ఆ కాస్త డబ్బుకూ పరీక్ష ఫీజుతో హారతి పట్టేసి, ఎస్. ఎస్. ఎల్. సి. రెండోసారి కూడా తప్పి, యిక తన పల్లెటూరు చేరాడు రఘు మొదట చాలామంది స్వాగతాలు పలికారు. కాని ఆ పల్లెటూళ్ళో తనకున్న అర్హత ఏముంది? (గాంధీజీ "పల్లెలకు పొండి" అన్నాడు గదా అని వచ్చాడేకాని!!) ఇకతనని గురించి ఆలోచించేవారెవరున్నారు? తల్లి, తండ్రి యిద్దరూ లేరాయె!.

ఎవరివో నాలుగు గొడ్లను కాయటానికి; 2, 3, రూపాయలు వాళ్ళు యివ్వటానికి ఒప్పందం జరిగిపోయి రఘూని నిరుద్యోగంనుంచి తప్పించింది...కాని! కడుపు నింపే విధానం?.

రఘు రావటంతో 'దంప' చాలా సంతోషించింది. అతనితో చిన్నప్పుడు గడిపిన రోజులు, అతని చిలిపి చేష్టలూ ఒకొక్కటే జ్ఞాపకానికివచ్చి ఆమెకు గిలిగింతలు పెట్టాయి. రఘూ వాళ్లు తమ యింటిప్రక్క యింట్లో 'హాయిగా వెళ్ళొచ్చు!'అన్నాడు రఘు. వెనక్కి తిరిగివచ్చి ప్రక్కనే కూర్చుంది. నిజంగా నవంటే ఇష్టం లేదా? అంది సందేహంగా.....

"ఉంటేమో నాకు తెలియదు కాని నువ్వు చెప్పే అన్నం అంటేనే నా కిష్టం! ఆమె కళ్ళు చెప్పుకిల్లాయి! తలమీద గొడ్డలితో కొట్టినట్లయింది!

"ఇంతకన్నా ఒక్కసారే చంపెయ్యరాదూ?" ఆమె గొంతుపూడిపోయింది

"నేనంకా బ్రతకాలనుకుంటున్నాను. నిన్ను చంపితే నన్ను చంపరూ?"

"నువ్వింత నీచుడివనుకోలేదు"

అవును నేను నీచుణ్ణి! దంపా! యీపాడు ప్రపంచంలో రాళ్ళలాగా వుంటేనే బ్రతికేది! నువ్వూ ఒక శిలవయిపో!".....

చల్లని గాలి వీచే నిశ్శబ్ద సమయం!... ప్రక్కన ఒక సవయౌవనంలోవున్న స్త్రీ... యింతకన్న పురుషుడికి ఏం చక్కని అవకాశాలు కావాలి? "నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను. నువ్వు నా ప్రాణానివి! నీ కోసం ఏదన్నా త్యాగంచేస్తాను" అన్న మాటలు రఘూ నోటిలోంచి రావాలని,వస్తాయని, వినాలని దంప ఆశించింది. కాని...ఆమెలో స్త్రీత్వం కఠినత్వంతో ముందుకువచ్చింది

